


నేడు చంద్రబాబు రాక

● రాజాంలో టీడీపీ అధినేత రోడ్‌షో



రాజాం, ఏప్రిల్ 14: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 2.40 గంటలకు రాజాం వస్తున్నారు. 2.55 గంటలకు పాలకొండ రోడ్డులోని అంబేడ్కర్ కూడలికి చేరుకుని మాట్లాడనున్నారు. సుమారు 3 గంటల నుంచి 4.30 గంటల వరకు ప్రసంగిస్తారు. ఆ తర్వాత శ్రీకాకుళం జిల్లా పలాస వెళ్లనున్నారు.

వైసీపీ నేతల బరితెగింపు



ఎమ్మెల్యే ఇంటి ముందు టీడీపీ, జనసేన, వైసీపీ కార్యకర్తల తోపులాట

● వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగారావు దౌర్జన్యం ● తన ఇంటి వద్ద వలంటీర్లతో సమావేశం

● అక్కడకు చేరుకున్న టీడీపీ, జనసేన నేతలు, టీవీ రిపోర్టర్‌పై కార్యకర్తలతో కలిసి దాడి

● తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయచంద్రపై బూతు పురాణం

● పార్వతీపురంలో ఎస్పీ కార్యాలయానికి సమీపంలో కోడ్ ఉల్లంఘన

పార్వతీపురం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఆదివారం వైసీపీ నేతలు బరితెగించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడమే గాకుండా టీడీపీ , జనసేన నాయకులపై దాడి చేశారు. దీంతో పార్వతీపురంలో ఆదివారం మధ్యాహ్నం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగారావు పార్వతీ పురంలోని తన ఇంటిలో వలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అంతేకాదు వారికి నగదు పంపిణీ చేస్తున్నట్లుగా బయటకు సమాచారం పొక్కింది. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ అభ్యర్థి బోనెల విజయచంద్ర అప్రమత్త మయ్యారు. వెంటనే పార్వతీపురం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హేమలతకు ఫోన్ చేసి సమాచారం అందించారు. అయినప్పటికీ సకాలంలో అక్కడికి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం వెళ్లలేదు. దీంతో విజయచంద్ర స్వయంగా ఆ ప్రాంత సమీపానికి వెళ్లారు. అది గమనించిన ఎమ్మెల్యే జోగారావు ఒక్కసారిగా విజయచంద్రను చూసి బూతులు తిట్టారు. 'నా ప్రాంతానికి రావడానికి నువ్వు ఎవరు?' అంటూ ప్రశ్నించారు. అంతేకాదు విజయచంద్రవాహన డ్రైవర్ రాజుపై జోగారావు దౌర్జన్యం చేసి ఫోన్ లాక్కున్నారు. వైసీపీ అనుచరులతో ఆయన్ని నెట్టివేశారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకుడు అల్లు రమేష్, టీడీపీ కార్యకర్త కొల్లి సంతోష్ (వాసు) తదితరులు అక్కడకు చేరుకున్నారు. అయితే ఇదే సమయంలో పలువురు వలంటీర్లు ఎమ్మెల్యే ఇంటి నుంచి చెరో దిక్కు పారిపోయారు. మరికొందరు మహిళా వలంటీర్లు ముసుగులు వేసుకుని పరుగులు పెట్టారు. ఈ దృశ్యాలను టీడీపీ, జనసేన నేతలు ఫోన్‌లో రికార్డు చేయడంతో ఎమ్మెల్యే జోగారావు ఆగ్రహించారు. విచక్షణ రహితంగా టీడీపీ నేత వాసుపై దాడి చేసి ఫోన్ లాక్కున్నారు. ఈ నియోజకవర్గంలో ఆ రెండు సామాజిక వర్గాలు తనను ఏమీ చేయలేరని అన్నారు. మరోవైపు జనసేన నాయకుడు రమేష్ ఫోన్‌లో ఇదంతా రికార్డు చేస్తుండగా.. ఆయనపై అక్కడున్న వైసీపీ నాయకులు దాడి చేశారు. అదేవిధం గా విధి నిర్వహణలో భాగంగా అక్కడకు వచ్చిన ఓ టీవీ రిపోర్టర్ రవిని నెట్టు కుంటూ వెళ్లి భౌతికంగా దాడి చేయగా.. పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఏఎస్పీ సునీల్ షరోన్ తమ బృందంతో అక్కడకు చేరుకుని ఇరు వర్గాలను శాంతింపజేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది. కాగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం విజయచంద్ర వాహనాన్ని పార్వతీపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించింది. దాడికి గురైన జనసేన, టీడీపీ నేతలు రమేష్, వాసు, టీవీ రిపోర్టర్ రవి రూరల్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే జోగారావుతో పాటు వైసీపీ నాయకులు చిన్నంనాయుడు, సందీప్, శ్రీను, సుధీర్ తదితరులపై ఫిర్యాదు చేశారు. మరోవైపు ఈ ఘటనపై వైసీపీ నేతలు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఎమ్మెల్యే జోగారావు చేతిలో దాడికి గురైన టీడీపీ కార్యకర్త వాసు

కూటమి నాయకుల నిరసన..

టీడీపీ అభ్యర్థి విజయచంద్రపై ఎమ్మెల్యే జోగారావు అను చితంగా ప్రవర్తించడంపై టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఎమ్మెల్యే జోగారావు ఉల్లంఘిస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ నిరసనలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘించినా...

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పార్వతీపురంలో ఎస్పీ కార్యాలయానికి సమీపంలోని ఎమ్మెల్యే ఇంటి వద్ద వలంటీర్ల సమావేశం, నగదు పంపిణీ జరిగనట్లు ప్రచారం జరిగినా ఎన్నికల అధికారులు పట్టించుకోలేదు. విపక్షాలు ఫిర్యాదు చేసినా సకాలంలో స్పందించ లేదు. సినిమాలో మాదిరిగా అంతా అయిపోయిన తర్వాత వారు రావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల తీరును బట్టి.. జిల్లాలో ఎన్నికల కోడ్ ఎలా అమలవుతుందో స్పష్టంగా తెలుసుకోవచ్చు.

చంద్రబాబు దృష్టికి..

పార్వతీపురంలో జరిగిన ఈ ఘటనను టీడీపీ అభ్యర్థి విజయచంద్ర తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే జోగారావు దౌర్జన్యం, టీడీపీ, జనసేన కార్యకర్తలపై వైసీపీ నేతల దాడిని వివరించారు. కాగా ఈ సంఘటనపై చంద్రబాబునాయుడు పార్టీ లీగల్ సెల్‌ను అప్రమత్తం చేసినట్టు తెలిసింది.



రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

స్ట్రాంగ్ రూములకు ఈవీఎంలు

● ఐటీడీఏ పీవో కల్పనాకుమారి

పాలకొండ: పాలకొండ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను పాలకొండ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచినట్టు సీతంపేట ఐటీడీఏ పీవో, రిటర్నింగ్ అధికారి కల్పనాకుమారి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీలు, ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచి సీల్ వేశారు. అదేవిధంగా స్ట్రాంగ్ భద్రతలను పర్యవేక్షిస్తున్న పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ ఆవరణలోని ఇతరులను ఎవరినీ అనుమతించకూడదని సూచించారు. పాలకొండ డీఎస్పీ జి.వి.కృష్ణారావు, సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ ప్రశాంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

సాలూరులో..

సాలూరు రూరల్: సాలూరు నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు కూడా వచ్చాయి. వాటిని ఆదివారం సాలూరులో రాజకీయ పక్షాల సమక్షంలో వాహనం నుంచి దించారు. అనంతరం సాలూరు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల స్ట్రాంగ్ రూంలో భద్రపర్చారు. బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్‌లు, కంట్రోల్ యూనిట్లు వారీగా రాజకీయ పక్షాలకు చూపించి పారదర్శకంగా వాటిని భద్రపర్చారు. వాటిని ఉంచిన గదిని రెవెన్యూ అధికారులు సీల్ చేశారు.



ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లో పెడుతున్న దృశ్యం

ఏదీ చేయూత?

● నెల దాటినా ఖాతాల్లో జమ కాని నగదు

● పెదవి విరుస్తున్న లబ్ధిదారులు





కొమరాడ : 'మహిళలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం.. వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తూ.. 'చేయూత' అందిస్తున్నాం' అని పదే పదే చెప్పే వైసీపీ ప్రభుత్వం ప్రచారానికే పరిమితమవుతోంది. ప్రధానంగా చేయూత పథకం ఆఖరి విడత కార్యక్రమాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన సర్కారు.. నెల దాటినా ఇంకా లబ్ధిదారుల ఖాతాల్లో మాత్రం నగదు జమ చేయలేదు. దీంతో జిల్లాలో మహిళలు పెదవి విరుస్తున్నారు. ప్రచార ఆర్భాటమేనా.. సొమ్ములేవి? అంటూ ప్రశ్నిస్తున్నారు. వాస్తవంగా గత నెల 7న ముఖ్యమంత్రి జగన్ చేయూత ఆఖరి విడత నిధులకు బటన్ నొక్కి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రతి మండల కేంద్రంలో మండల వెలుగుశాఖ ఆధ్వర్యంలో మహిళలతో సభలు ఏర్పాటు చేసి నియోజకవర్గ ఎమ్మెల్యేలు నమూనా చెక్కులను మహిళలకు అందించారు. ఇందులో భాగంగానే గత నెల 13న కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మహిళా సంఘాల మహిళలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అయితే నెల రోజులు గడుస్తున్నా.. అనేకమంది లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ కాలేదు. దీంతో మహిళలు మండిపడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

జిల్లాలో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 72,854 మంది లబ్ధిదారులు 'చేయూత' పథకానికి అర్హత సాధించినట్లు అధికారులు ప్రకటించారు. వారికి రూ. 36,60,12,500 విడుదల చేసినట్లు ప్రకటించారు. అయితే నెల రోజులు గడుస్తున్నప్పటికీ.. నేటికీ పూర్తి స్థాయిలో సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ కాలేదు. పార్వతీపురం నియోజకవర్గంలో 19,381 మందికి, సాలూరులో 14,291 , కురుపాంలో 19,688, పాలకొండలో 19,514 మందికి చేయూత సొమ్ము అందించాల్సి ఉంది. 45 సంవత్సరాల నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు ఒక్కొక్కరికి రూ. 18,750 చొప్పున వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. అయితే సీఎం జగన్ బటన్ నొక్కి... నెల రోజులు పూర్తయినా నగదు జమ కాకపోవడంతో మహిళలు నిరాశ చెందుతున్నారు. గొప్పలు చెప్పుకోవడానికి తప్ప మరే ముందని చేయూత లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఆందోళన వద్దు

చేయూత లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వ్యక్తిగత ఖాతాలకు నగదు జమ అవుతుంది. అయితే అవి ఎప్పుడు జమ అవుతాయన్నది మా పరిధిలో లేదు. త్వరలో లబ్ధిదారులందరికీ నగదు జమయ్యే అవకాశం ఉంది.

- వై.సత్యంనాయుడు, ఇన్‌చార్జి పీడీ, డీఆర్‌డీఏ

రోడ్డుకు అడ్డంగానే..

● పార్వతీపురంలో వైసీపీ సిద్ధం సభ

● మూడు గంటల పాటు నిలిచిన వాహనాలు



ప్రధాన రహదారిపై సిద్ధం సభ వేదిక ఏర్పాటు చేసిన దృశ్యం

పార్వతీపురం టౌన్, ఏప్రిల్ 14 : ఎన్నికల కోడ్‌ను కొందరు వైసీపీ నేతలు పట్టించుకోవడం లేదు. ఎవరేమనుకుంటే తమకేంటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వారు నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై సభ నిర్వహించి.. వాహనదారులకు ఇక్కట్లకు గురిచేసినా.. అధికా రులు స్పందించకపోవడం చర్చనీయాంశమవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. పార్వతీపురంలో బ్రహ్మం గారి మఠం ఎదురుగా ఉన్న రాయగడ రోడ్డుపై వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో వైసీపీ నేతలు 'మేమంతా సిద్ధం' సభ నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సభ జరగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహన దారులు, ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో సభ నిర్వహించడంపై పెదవి విరిచారు. అయితే కోడ్‌కు విరుద్ధంగా మూడు గంటల పాటు సభ నిర్వహించినా అధికారులు పట్టించుకోలేదు. దీనిపై నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హేమలతను వివరణ కోరగా.. ప్రచారానికి లేదా సమావే శాలకే అనుమతులు కోరారని ఆమె తెలిపారు. అయితే ఇలా రోడ్డు బ్లాక్ చేసి సభ నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వలేదని చెప్పారు.



నిలిచిపోయిన వాహనాలు

దరఖాస్తుకు ఒక రోజే గడువు

● పోస్టల్ బ్యాలెట్‌కు చివరి అవకాశం

సాలూరు రూరల్, ఏప్రిల్ 14: పోలింగ్ విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బంది సోమవారం నాటికి పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫారం-12కు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంది. నేటితో గడువు పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల విధులకెళ్లే వారు విధిగా ఫారాలు అందించాల్సి ఉంది. కురుపాం, పార్వతీపురం, పాలకొండ నియోజకవర్గాల్లో ఇప్పటికే పలువురు తమకు పోస్టల్ బ్యాలెట్ కావాలని దరఖాస్తులందించారు. ఆదివారం సాలూరులో 412 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కావాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 15 చివరి రోజున పూర్తిస్థాయిలో దరఖాస్తులు రావొచ్చునని రెవెన్యూ సిబ్బంది అంచనా వేస్తున్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న జేసీ తదితరులు

పార్వతీపురం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. తొలుత జాయింట్ కలెక్టర్ శోభిక అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి డీఆర్వో జి.కేశవనాయుడు, ఇన్‌చార్జి జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారిత అధికారి పి.శశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ ఎండలు

● రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

● 40 డిగ్రీలకు దాటి నమోదు

● అధిక వేడి, ఉక్కపోతకు విలవిల

● ఇళ్లనుంచి బయటకు రాలేకపోతున్న ప్రజలు



పార్వతీపురం టౌన్/ పార్వతీపురం రూరల్/ సాలూరు/సాలూరు రూరల్/ పాచిపెంట/ పాలకొండ/ భామిని, ఏప్రిల్ 14 : జిల్లాలో ఎండలు మండుతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతున్నాడు. సాయంత్రం 4 గంటల అధికంగా ఎండ వేడి, ఉక్కపోత ఉండడంతో జిల్లావాసులు విలవిల్లాడు తున్నారు. వేడిగాలులు వీస్తుండడంతో ఉక్కిరిబిక్కి రవుతున్నారు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. దీంతో మధ్యాహ్నం 10 గంటల తర్వాత ప్రధాన రహదారులు, కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మార్కెట్లు వెలవెలబోతున్నాయి. ఎండ వేడిమికి వృత్తిదారులు తమ పనులు చేయలేకపోతున్నారు. ఉపాధి వేతనదారులు, భవన నిర్మాణ కార్మికులు, శ్రామికులు, ఫుట్‌పాత్ వ్యాపారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు అల్లాడిపోతున్నారు. ప్రయాణికులు, వాహనదారులు కూడా రాకపోకలు సాగించలేకపోతున్నారు. వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చేవారు సైతం ఉదయం 10 నుంచి 11 గంటల్లోపు పనులను చూసుకొని ఇళ్లబాట పడుతున్నారు. ప్రస్తుతం శుభకార్యాలు అధికంగా ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మరికొందరు ప్రయాణాలు సాగిస్తున్నారు. జిల్లాలోని కొన్ని మండలాల్లో అప్రకటిత విద్యుత్ కోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇళ్లలో ఉండలేక.. బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఎండ తీవ్రతకు చెరువులు, వాగులు మైదానాలను తలపిస్తున్నాయి. ఈ నెలలోనే 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే.. మే నెలలో పరిస్థితేమిటో అని టెన్షన్ పడుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని అన్ని మండలాల్లోనూ వడగాల్పులు వీస్తున్నట్టు ఏపీ విపత్తుల సంస్థ హెచ్చరికలు జారీ చేస్తోంది. ఈ ఎండ తీవ్రత జూన్ వరకు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది. మొబైల్ ద్వారా పలు సూచనలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మరికొద్దిరోజుల పాటు ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితిల్లో మాత్రమే ఇంటి నుంచి బయటకు రావాలని చెబుతున్నారు. వీలైనంత వరకు ఉదయం 11 నుంచి 4 గంటల మధ్య బయట తిరగక పోవడం ఉత్తమని తెలియజేస్తున్నారు.



మధ్యాహ్న సమయంలో పాలకొండ ఏలాం సెంటర్‌లో నిర్మానుష్యంగా మారిన రహదారి

వివిధ చోట్ల ఇలా..

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ శ్రీలేఖ, నాలుగు రోడ్లు, పాతబస్టాండ్ కూడళ్లు ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో జనసంచారం లేక బోసిపోయాయి. సాలూరులో39 డిగ్రీల మేర ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో రోడ్లపై తిరిగేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పాచిపెంట మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు చెట్ల వద్దకు వెళ్లి సేదతీరారు. రాత్రి ఏడు గంటల వరకు వేడి తగ్గలేదు. అందరూ చల్లగాలి కోసం ఆరుబయటే నిరీక్షించారు. పాలకొండతో పాటు సీతంపేట, గుమ్మలక్ష్మీపురం తదితర ప్రాంతాల్లో 39 నుంచి 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రత నమోదైంది. సాలూరు ఏజెన్సీలో గ్రీష్మతాపం పెరిగింది. సాలూరు అర్బన్, మండలంలో ఆదివారం ఎండ మండింది. సాలూరు ఏజెన్సీలో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ తీవ్రతకు జనం, ఉపాధి కూలీలు ఇక్కట్లు పడ్డారు. ఉదయం 11 గంటలకే గ్రామాలు, పట్టణాల్లో వీధులు , ప్రధాన రోడ్లు బోసిపోయాయి. భామినిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఉదయం 10 గంటలకే తర్వాత ఎవరూ రోడ్డెక్క లేదు. ఇంకొందరు చెట్ల కిందకు చేరారు. బురుజోలలో వృద్ధులు, యువకులు తోటల్లోకి వెళ్లి ఎండ వేడి నుంచి కాస్త ఉపశమనం చెందారు.



సాలూరులో..



పార్వతీపురంలో..

ఉపకరణాల కోసం నేడు గుర్తింపు శిబిరం

రామభద్రపురం: బొబ్బిలి నియోజకవర్గంలోని రామభద్రపురం, తెర్లాం, బాడంగి, బొబ్బిలి మండలాలకు సంబంధించి విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ చేస్తున్నామని మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమలప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో 3నుంచి 18 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలు వీటికి అర్హులని తెలిపారు. ఈ శిబిరంలో వీల్‌చైర్, ట్రైసైకిళ్ల, వినికిడి యంత్రాలు అవసరం ఉన్న విభిన్న ప్రతిభావంతుల పిల్లలు ఆధార్, సదరం, రేషన్‌కార్డు, రెండు ఫోటోలు తీసుకొనివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా సమావేశాలు

విజయనగరం రూరల్: రానున్న ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులు కలిశెట్టి అప్పలనాయుడు, అదితి గజపతిరాజును గెలిపించాలని కోరుతూ నగరంలోని తెలుగుయువత ఆధ్వర్యంలో 32వ డివిజన్‌లో సమావేశం నిర్వహించారు. ఐదేళ్ల కాలంలో యువతను, ముఖ్యంగా నిరుద్యోగులను వైసీపీ నట్టేట ముంచిందన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే, మెగా డీఎస్సీతో పాటు, నిరుద్యోగ భృతి, విద్యార్థినీలకు 'కలలకు రెక్కలు' కార్యక్రమాన్ని అమలు చేస్తారన్నారు.

49వ డివిజన్‌లో ప్రచారం

విజయనగరంలోని 49వ డివిజన్‌లో ఆదివారం మహిళా మేలుకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2014 నుంచి 2019 వరకూ మహిళల కోసం అప్పటి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, 2019 నుంచి 2024 ఈ ప్రభుత్వం చేపట్టిన పథకాలకు మధ్య వ్యత్యాసాన్ని చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి గెలిస్తే, మరెన్నో కార్యక్రమాలు చంద్రబాబు చేపడతారన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

దళితుల నిరసన

విజయనగరం దాసన్నపేట: అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రపంచమంతా జరుపుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మద్యం షాపులను తెరవడాన్ని నిరసిస్తూ ఉత్తరాంధ్ర అంబేడ్కర్ రైట్స్ దళిత బహుజన నాయకులు పాండ్రంకి వెంకట రమణ, గంటా వీర్రాజు నిరసన తెలియజేశారు. ఆదివారం రైల్వే స్టేషన్‌రోడ్డులో ఉన్న ప్రభుత్వ మద్యం షాపు ఎదుట చల్లని మజ్జిగ పంపిణీ చేస్తూ, శాంతియుత ధర్నాకి దిగారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంబేడ్కర్ జయంతి, వర్ధంతులకు మద్యం షాపులు మూసేయాలన్నారు.

ఐటీడీఏ ఉద్యోగుల సర్వీస్ రెగ్యులైజేషన్ డిమాండ్

సీతంపేట: ఐటీడీఏలో టైం స్కేల్ ఎంప్లాయీస్‌గా పనిచేస్తున్న ఉద్యోగులకు సర్వీస్ రెగ్యులైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ సమావేశం నిర్వహించామని రాష్ట్ర సంఘ గౌరవాధ్యక్షుడు నూతులపాటి భరత్‌భూషన్‌రాజు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.సతీష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఏడు ఐటీడీఏల్లో పనిచేస్తున్న టైంస్కేల్ ఉద్యోగులకు రెగ్యులైజేషన్ చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు పరామర్శ

బాడంగి: మండలంలోని రేజరు గ్రామం బొమ్మినేని అప్పలనాయుడు, బొమ్మినేని రాములకు చెందిన బెల్లం తాయరు క్రషర్ వద్ద అగ్నిప్రమాదం జరిగింది. అది తెలుసుకుని వారిని పరామర్శించేందుకు బొబ్బిలి ఉమ్మడి అభ్యర్థి బేబీనాయన, రాష్ట్ర కార్యదర్శి టీడీపీ వాణిజ్య విభాగం అడ్డా గోవిందరాజు, బాడంగి మాజీ ఎంపీటీసీ బొమ్మినేని జగన్నాథం, మాజీ సర్పంచ్‌లు గుల్లిపల్లి రాము, గొట్టాపు సత్యనారాయణ, కోడూరు ఎంపీటీసీ మరిపి రమేష్‌నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు మరిపి రామారావు, పలువురు కలిసి బాధితులను పరామర్శించారు.

రక్తదానం సామాజిక బాధ్యత

విజయనగరం రింగురోడ్డు: రక్తదానం సామాజిక బాధ్యతని విశ్రాంత న్యాయమూర్తి ముత్యాల నాయుడు అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న భీంరావు అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆశ్రయ బ్లడ్ డోనర్స్ క్లబ్ , జీఎంఆర్ వరలక్ష్మీ శిక్షణ సంస్థలు సంయుక్తంగా జిడ్డువారు వీధిలో విజయా బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అపోహలు వీడి, స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిరంతర రక్తదాత, సామాజిక కార్యకర్త బొడ్డేపల్లి రామకృష్ణారావు 182వ సారి రక్తదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అబ్దుల్ రవూఫ్, ప్రదీప్, నారాయణరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురు చేరిక

జామి : మండల కేంద్రమైన జామిలో ఆదివారం పలువురు మండలపార్టీ అధ్యక్షురాలు రాయవరపు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.వీరికి విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర కండువాలు వేశారు. కార్యక్రమంలో శ్రీరంగం దానేష్, చొక్కాకుల జగదీశ్వరి, అప్పారావు, వసంత వర్మ ఉన్నారు. అనంతరం బీజేపీ పార్టీ మండల ఆత్మీయసమావేశం నిర్వహించారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

రాజాం: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరిగడ రమేష్ సూచించారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆశయాలను ప్రజలు వద్దకు తీసుకువెళ్లి వివరించాలన్నారు. గత పదేళ్లుగా అభివృద్ధి కావాలంటే కంబాల రాజవర్ధన్ ను గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. అనంతరం విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు వైసీపీ ప్రభుత్వంలో దోసుకోవడం దాసుకోవడం తప్ప అభివృద్ధి లేదన్నారు. ఉచితం పేరుతో బటన్ నొక్కి డబ్బులు పించి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంబాల రాజవర్ధన్, డోలదేశినాయుడు, మజ్జి సురేష్. లావేటి గణేష్, రెడ్డి సురేష్ కంబాల వంశవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

వైసీపీని వీడి టీడీపీలోకి..

తెర్లాం: మండలంలో వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. వైసీపీకి గట్టిపట్టున్న గ్రామాలు ఇప్పుడు టీడీపీ వశం అయ్యాయి. మండలంలో విజయరాంపురంలో సుమారు 150 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బేబీనాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మం నాయుడు, కలసి వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ విధివిధానాలు నచ్చకే పార్టీ మారామన్నారు.

ఇదేమి తీరు?

- విద్యుత్ లైన్ల కోసం అధికారికంగా చెట్ల నరికివేత
- ప్రకృతికి నష్టం అంటూ పర్యావరణ ప్రేమికుల ఆవేదన

బొబ్బిలి: ప్రకృతిలో పచ్చదనానికి సంబంధించిన సమతుల్యం లోపించిన కారణంగా భూతాపం విపరీతంగా పెరిగిపోతోందని ప్రపంచవ్యాప్తంగా పర్యావరణవేత్తలు ఏళ్ల తరబడి గగ్గోలు పెడుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వాలు ఏదో మొక్కుబడిగా మొక్కలు నాటేసి చేతులు దులుపుకోవడం పరిపాటైంది. విచిత్రమేమిటంటే విద్యుత్ లైన్ల కిందనే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నారు. అవి పెరగగానే లైన్లకు అంతరాయం కలుగుతున్నాయని అధికారికంగా ఆ చెట్ల కొమ్మలను విచక్షణారహితంగా కొట్టిపారేస్తున్నారు. బొబ్బిలి పట్టణంలో పలు చోట్ల ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఐటీఐ కాలనీలో ఇటీవల అధికారులు చెట్ల కొమ్మలను తీవ్రంగా కొట్టేశారు. లక్షలాది రూపాయల ప్రజాధనం వెచ్చించి విద్యుత్ లైన్ల కింద మొక్కలు నాటడం ఏమిటో? వాటిని మళ్లీ ప్రజాధనంతో నరికేయడం ఏమిటో? అని పర్యావరణ ప్రేమికులంతా తీవ్రస్థాయిలో ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వేసవిలో ఉద్యమం మాదిరిగా పెద్దఎత్తున చెట్ల కొమ్మలను విద్యుత్ శాఖ వారు అధికారికంగానే నరికేస్తున్నారు. ఇది పర్యావరణానికి చేటు కలిగిస్తుందని తెలిసినా ఏలినవారు ఏమీ చేయలేకపోతున్నారు.



బొబ్బిలి ఐటీఐ కాలనీలో చెట్ల కొమ్మలను భారీగా నరికిన దృశ్యం

● చెట్లను నాశనం చేయడం తగదు

-రమణమూర్తి, కృష్ణదాసు, గ్రీన్‌బెల్ట్ సొసైటీ ప్రతినిధి

ప్రపంచమంతా సాంకేతిక రంగాల్లో ఎంతగానో దూసుకుపోతోందని చెప్పుకుంటున్నాం. విద్యుత్ లైన్ల కింద గాని, ఇతర ప్రాంతాల్లో గాని అభివృద్ధి పనుల కోసం చెట్లను విచ్చలవిడిగా నరికేయకుండా ఆ సాంకేతికత మనకు అక్కరకు రాదా? దీనిపై పర్యావరణ నిపుణులు, పాలకులు మంచి ఆలోచన చేయాలి. అత్యవసర అభివృద్ధి కోసం చెట్లను నరికితే వాటి స్థానంలో మరికొన్ని మొక్కలు నాటాలన్న నిబంధన ఉన్నప్పటికీ ఆచరించడం లేదన్నారు.

దరఖాస్తులు స్వీకరించండి



సమీక్షిస్తున్న ఆర్డీవో రమణ

జియ్యమ్మవలస: రానున్న ఎన్నికలకు సంబంధించి మండల నుంచి ఓపీవోలుగా నియమితులైన 259 మంది బ్యాలెట్ దరఖాస్తులను త్వరగా స్వీకరించాలని పాలకొండ ఆర్డీవో వీవీ రమణ ఆదేశించారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన దీనిపై తహసీల్దార్ డీవీ సీతారామయ్య, డీటీ రెడ్డి పకీరుతో కలిసి సమీక్షించారు. దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఓపీవోలు తమ దరఖాస్తు, ఫారం-12, ఎపిక్ కార్డు, ఆధార్ కార్డు ఖచ్చితంగా తహసీల్దార్‌కు అందించాలన్నారు. దీంతో ఆదివారం ఓపీవోలందరికీ ఫోన్ చేసి దరఖాస్తులు తీసుకురావాలని తహసీల్దార్ ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులు సోమవారం నియోజకవర్గ కేంద్ర రిటర్నింగ్ అధికారికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

343 వీవీ ప్యాట్స్, 632 ఈవీఎంల రాక

- స్ట్రాంగ్ రూం పరిశీలించని ఆర్డీవో సాయిశ్రీ



ఈవీఎంలను భద్రపరుస్తున్న దృశ్యం

బొబ్బిలి, ఏప్రిల్ 14: బొబ్బిలి ఏపీఐఐసీ కార్యాలయంలో గల ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల స్ట్రాంగ్ రూములో ఈవీఎంలను భద్రపరిచారు. నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో 264 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం తొలివిడతగా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 343 వీవీ ప్యాట్స్ (ఓటరు వెరిఫియబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్) , 316 బ్యాలెట్‌యూనిట్లు (బీయూలు), 316 కంట్రోల్ యూనిట్లు (సీయూలు) చొప్పున మొత్తం 632 ఈవీఎంలు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.సాయిశ్రీ తెలిపారు. వీటన్నిటినీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీళ్లు వేసి భద్రపరిచినట్లు ఆమె తెలిపారు. బొబ్బిలి అసెంబ్లీ, పార్లమెంట్ సెగ్మెంటు నియోజకవర్గానికి సంబంధించి ఇంతవరకు 664 పోస్టల్ బ్యాలెట్లు తమకు అందినట్లు రిటర్నింగ్ అధికారి తెలి పారు. సుమారు రెండువేలకు పైగా పోస్టల్ బ్యాలెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

అత్యాచారయత్నంపై పోక్సో కేసు

లక్కవరపుకోట, ఏప్రిల్ 14: బాలికపై అత్యాచారయత్నం ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపాలరావు ఆదివారం తెలిపారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. ఓ గ్రామానికి చెందిన నిందితుడు పి.శ్రీనివాసరాజు శనివారం రాత్రి రోడ్డుపై ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులను చూసి పిలిచాడు. కరాటేలో శిక్షణ ఇస్తానని ఇంటికి రమ్మన్నాడు. అనంతరం ఒక బాలికను బయటకు తోసేసి ఇంకో బాలికపై అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. బయటకు నెట్టిన బాలిక విషయం తెలపడంతో బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడు శ్రీనివాసరాజు పరారీలో ఉన్నాడు.

వలసలను అరికట్టడమే లక్ష్యం



మాట్లాడుతున్న శ్రీనుబాబు

విజయనగరం దాసన్నపేట, ఏప్రిల్ 14: ఉత్తరాంధ్ర జిల్లా ల్లో వలసలు అరికట్టడమే తన లక్ష్యమని పల్సస్ సంస్థ సీఈవో గేదెల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం కంటోన్మెంట్‌లో ఉన్న సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, సంస్థ చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు రాజకీయ వేదిక అవసరమన్నారు. ఆ వేదిక నిర్ణయం కోసం తాను ఎదురుచూస్తున్నానన్నారు. మరో 48 గంటల్లో తన వైఖరిని ప్రకటిస్తానన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి కేంద్రంలో సరైన ప్రాధాన్యం లేనందున వలసలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు, జాతీయ స్థాయిలో తన గళాన్ని రాజకీయ వేదిక ద్వారా విన్పించేందుకు ప్రయత్నిస్తు న్నానన్నారు. రాజకీయ పార్టీల నిర్ణయం అనంతరం తన భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో తెలుగుయువత ప్రధానకార్యదర్శి రామకృష్ణ బాబు, తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు మజ్జి అప్పారావు, రొంగలి రామారావు, మొదిలి నాగభూషణం, పత్తికాయల వెంకట రమణ, చోడి ఆదినారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అందరి ఆత్మగౌరవం కోసమే స్వతంత్ర పోటీ: మీసాల గీత



మాట్లాడుతున్న గీత

విజయనగరం (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు అదే నినాదంతో స్వతంత్ర అభ్యర్థిగా విజయనగరం అసెంబ్లీకి తను పోటీచేయనున్నట్లు టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి ఓ ప్రవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇద్దరు ఓసీ అభ్యర్థుల మధ్య ఒక బీసీ ఉండాలనే నిర్ణయంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించారు. తన తండ్రి స్వర్గీయ గురానా సాధారావు సూచనలతోనే ఆనాడు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. టీడీపీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీచేసి 15,600 ఓట్ల మెజార్టీతో నియోజవర్గ ప్రజలు గెలిపించారన్నారు. 2019లో తనకు టీడీపీ సీటు కేటాయించలేదని చెప్పారు. అయినప్పటికీ చంద్రబాబు ఆదేశాలతో ఇంతవరకు పార్టీకి సేవలందించామన్నారు. 2024లో కూడా తనకు అన్యాయం జరిగిందన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయ్యి పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. అయినా సీటు కేటాయించలేదు, పార్టీలో గౌరవం దక్కలేదు. వీటినంటిని దృష్టిలో పెట్టుకుని విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థి పోటీచేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు ఆమె అనుచరులు, బీసీ నేతలు పాల్గొన్నారు.



ఎడమ కాలువకు అనుకుని ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

కుంగిన కల్వర్టు

- ప్రమాదకరంగా రాకపోకలు ● చర్యలు తీసుకోని అధికారులు

గరుగుబిల్లి: తోటపల్లి పాత బ్యారేజీ పరిధిలోని ఎడమ ప్రధాన కాలువకు ఆనుకుని ఉన్న ప్రధాన కల్వర్టు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా తయారయ్యింది. జియ్యమ్మవలస మండలం తురకనాయుడువలస, చినకుదమ గ్రామాల సమీపంలో ఉన్న ఈ కల్వర్టు పూర్తిగా కుంగిపోయింది. ఈ మార్గం నుంచి జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన వారు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు. చీకటి పడిందంటే ఈ మార్గంలో రాకపోకలకు భయంగా ఉంటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపెద్ద వాహనాలు పూర్తిగా రాలేని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా నీటి పారుదల శాఖ అధికారులు దృష్టి సారించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

వృథాగా పైలట్ వాటర్‌స్కీం

- నిర్వహణ మరిచిన యంత్రాంగం

బొబ్బిలి: ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేయడమే కాని వాటి పనితీరు ఎలా ఉందో? అన్న పర్యవేక్షణ, నిర్వహణ లేకపోవడం శోచనీయం. బొబ్బిలి పట్టణ పరిధిలోని గెస్ట్‌హౌస్ కాలనీలో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఏర్పాటు చేసిన పైలట్ వాటర్ స్కీము గత ఏడాది కాలంగా వృథాగా పడిఉంది. ప్రతి వేసవిలో తాగునీటి ఎద్దడి నివారించడానికి బోరు బావులను మంజూరు చేయడం సర్వసాధారణం. అందులో భాగంగా ఈ కాలనీలో పైలట్ వాటర్ స్కీం పక్కనే అదనంగా బోరు బావిని కూడా ఏర్పాటు చేశారు. అది కూడా పని చేయకుండా వృథాగా పడిఉంది. ఇలా ప్రజాధనం వృథాగా ఖర్చు కావడమే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆ కాలనీకి చెందిన ఎంఆర్‌పీఎస్ నేత బొద్దాన అప్పారావు పెదవి విరిచారు. పట్టణంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన తాగునీటి వనరులన్నిటినీ ప్రజలకు అవసరాలకు తగ్గట్టుగా వినియోగంలోనికి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.



అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



శృంగవరపుకోట అగ్నిమాపకకేంద్రంలో ప్రారంభమైన వారోత్సవాలు



అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ రమేష్

గజపతినగరం: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సీహెచ్ రమేష్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక ఫైర్ స్టేషన్ ఆవరణలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్, గ్యాస్ వాడకం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపక కేంద్ర అధికారి ఎంవీఎస్ రవిప్రసాద్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవిస్తే 101, 112 టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ వారోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

శృంగవరపుకోట: మండల కేంద్రమైన శృంగవరపుకోటలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక అగ్నిమాపకశాఖాధికారి షేక్‌మదీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14నుంచి 20వరకు ఈ వారోత్సవాలు నిర్వహించి ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

బంగారం పట్టివేత



పట్టుబడ్డ బంగారు వస్తువులను పరిశీలిస్తున్న పోలీసులు

విజయనగరం క్రైం, ఏప్రిల్ 14: నగరంలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం రాత్రి వన్‌టౌన్ సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్ఐ నవీన్‌పడాల్ సిబ్బంది ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఒక వ్యక్తి వద్ద నుంచి 2.663 కిలోల బంగారు వస్తువులతో పాటు, రూ.17 లక్షల 95 వేలు నగదు పట్టుబడింది. ఎటువంటి పత్రాలు లేకపోవడంతో పంచనామా రిపోర్టు రాసి, డిస్ట్రిక్ట్ గ్రీవియన్స్‌కమిటీ, ఇన్‌కమ్ టాక్స్ డిపార్టుమెంటుకి తదుపరి చర్యల నిమిత్తం పంపినట్టు సీఐ వెంకటరావు తెలిపారు. పట్టుబడిన వ్యక్తి భీమిలి మండలం అన్నవరం గ్రామానికి చెందిన అమరరాజయ్యగా గుర్తించారు. అతను విశాఖపట్టణం గోల్డ్ గెయిన్ జ్యూయలరీ షాపులో సేల్స్‌ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారని, సదరు షాపు యాజమాని పవన్‌కుమార్ విజయనగరంలోని బంగారు షాపులకు వస్తువులను విక్రయించి, డబ్బులు తీసుకురమ్మని చెప్పినట్టు పోలీసు విచారణలో వెల్లడించినట్టు సీఐ తెలిపారు. సీజ్ చేసిన వస్తువుల విలువ 1 కోటి 54 లక్షల 10 వేలుగా అంచనా వేసినట్టు తెలిపారు.

గోడకూలి గిరిజనుడి మృతి

సీతంపేట: మండలంలోని పెదరామ పంచాయతీ పరిధి జమ్మడగూడ గ్రామానికి చెందిన సవర గంగరాజు(36) ప్రమాదవశాత్తూ గోడకూలి మృతి చెందాడు. గతంలో మట్టి రాయితో కూడిన ఇళ్లను తాత్కాలికంగా నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. శనివారం ఉదయం పాత మట్టి ఇంటికి మరమ్మతులు చేస్తున్నాడు. ఈ సమయంలో ఒక్కసారిగా రాళ్లతో కూడిన గోడ కూలిపోయింది. గోడ కింద గంగరాజు కూరుకుపోవడంతో గ్రామస్థులు వెంటనే వచ్చి మట్టిని తొలగించారు. అప్పటికే తీవ్రగాయాలు కావడంతో సీతంపేట ఏరియా ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందారు. మృతుడు గంగరాజుకు ఇద్దరు భార్యలు, ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఆటో నడిపి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. దోనుబాయి పోలీస్‌స్టేషన్ పరిధి కావడంతో ఆ స్టేషన్‌కు చెందిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆటో నుంచి జారిపడి వృద్ధుడి మృతి

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి సమీపంలో ఆటోపై నుండి జారిపడి గిరిజన వృద్ధుడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించి మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కరకవలస శివారు మారిక గ్రామానికి చెందిన పాతబోయిన పెంటయ్య(70) ఆదివారం బొద్దాం సంతకు వెళ్లి బజారు చేసుకొని తిరిగి ఆటోలో వస్తుండగా కొండగంగుబూడి సమీపంలోకి వచ్చేసరికి కాలునున్న చెప్పులు పడిపోవడంతో కిందకు దిగేందుకు జారిపోయాడు. ఈ ప్రమాదంలో పెంటయ్య తలకు తీవ్ర గాయమైంది. వెంటనే క్షతగాత్రుడిని ఆటోపై ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్టు మృతుడి తమ్ముడు కొడుకు ఈశ్వర్ తెలిపారు. మృతుడికి భార్య సింహచలం, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలోని సాయినగర్ ప్రాంతంలో పేకాట ఆడుతుండగా ఐదుగురిని పట్టుకున్నట్లు ఎస్ఐ చదలవాడ సత్యనారాయణ తెలిపారు. సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించామని, జూదమాడుతున్న వారి దగ్గర నుంచి 30,230 రూపాయలను స్వాధీనం చేసుకున్నామని, నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని ఆయన తెలిపారు.

ఆటో బోల్తా.. ఆరుగురికి గాయాలు

శృంగవరపుకోట రూరల్: మండలంలోని గౌరీపురం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేపాడ మండలం కొండగంగుబూడి గ్రామానికి చెందిన జన్ని మంగ, సారి శివ, మరో ఇద్దరు మండలంలోని కొత్త అడ్డతీగ గ్రామంలో శుభకార్యానికి వెళ్లారు. తిరిగి వీరి గ్రామానికి వెళ్తున్న సమయంలో వీరు ప్రయాణిస్తున్న ఆటోకు ఆవు అడ్డుగా రావడంతో దీనిని తప్పించే క్రమంలో ఆటో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో మంగ, శివ తీవ్రంగా గాయపడ్డారు. మిగతా నలుగురికి స్వల్పగాయాలు అయ్యాయి. వీరిని ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో తీవ్ర గాయాలైన మంగ, శివను విజయనగరం ఆసుపత్రికి వైద్యులు రిఫర్ చేశారు.

గుల్ల సీతారాంపురంలో కంకర అక్రమ తవ్వకాలు



గుల్లపాడు సీతచెరవులో అక్రమకంకర త్రవ్వకాలు దృశ్యం

రేగిడి: మండలంలో గుల్లపాడు రెవెన్యూ బౌండరీలో సీతచెరువులో అక్రమకంకర తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అధికార పార్టీనేత ఒకరు సెలవుపూట ఈదందాకు పాల్పడుతున్నట్లు అభియోగాలు వస్తున్నాయి. ఇప్పటికి ఈ గ్రామ టీడీపీ నేతలు గుల్లపాడు రెవెన్యూ బౌండరీలో ఎక్కడపడితే అక్కడ అక్రమ కంకర తవ్వకాలపై అధికారులకు గతంలో ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై రెవెన్యూ, మైన్స్ సరైన రక్షణ చర్యలు లేకపోవటంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్‌వేళ అధికారపార్టీ బరితెగింపు దందాపై మరోసారి అధికారులకు ఫిర్యాదు చేస్తామని వండానిపేటకు చెందిన ముంజేటి మోహన్, ముంజేటి పురుషోత్తమ్‌రావు తెలిపారు. దీనిపై గుల్లపాడు వీఆర్వో సన్నందొరను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా, తాను బైట ఉన్నట్లు, వీఆర్‌ఏ పంపించి అక్రమకంకర అడ్డుకుంటామని తెలిపారు.

17న రామనారాయణంలో సీతారాముల కల్యాణ మహోత్సవం

విజయనగరం రింగురోడ్డు, ఏప్రిల్ 14: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 17న శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఎన్‌సీఎస్ ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో కల్యాణ మహోత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు. 17న ఉదయం ఏడు గంటలకు సీతారాములకు స్నపనం, 10 గంటలకు రామతారక మంత్ర హోమం, 12 గంటలకు పూర్ణాహుతి, సాయంత్రం 5 గంటలకు వైఖానస ఆగమానుసారంగా ప్రముఖ ఆగమ పండితులు, తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర వేద విజ్ఞానపీఠం, వేద పండితులు, వేద విద్యార్థుల నడుమ విశాఖపట్టణానికి చెందిన చైతన్య సోదరులచే సంప్రదాయ సంగీత సాహిత్య సమ్మేళనం, గోపి నంబాడ శేషాచార్యులు వ్యాఖ్యానంతో అంగరంగ వైభవంగా సాయంత్రం ఐదు గంటలకు సీతారాముల కళ్యాణం నిర్వహించనున్నామని తెలిపారు. మధ్యాహ్నం 13 గంటల నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా వున్న ఎన్‌సీఎస్ మల్టీ ఫ్లెక్స్ నుంచి ఉచితంగా భక్తులకు ప్రయాణం చేసేందుకు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, డైరక్టరు గౌరీనిత్య, దేవాలయ అర్చకులు చాణక్య, ఎంవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేశమ్మతల్లి పండగ



మొక్కులు చెల్లించేందుకు వెళ్తున్న భక్తులు

రామభద్రపురం, ఏప్రిల్ 14: మండలంలోని ఆరికతోట గ్రామంలో ఆదివారం ఘనంగా దేశమ్మతల్లి పండగ నిర్వహించారు. 83 సంవత్సరాల నుంచి కనకల రామన్న ఇంటి స్థానమై ఉన్న ఈ తల్లికి పెద్ద ఎత్తుల పసుపు, కుంకుమతో పూజలు నిర్వహించారు. అలాగే ఈ నెల 23న శ్రీబాలమజ్జిగైరమ్మ పండగను కూడా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు కనకల పాపారావు తెలిపారు.


పార్వతీపురంటౌన్: పూలమాల వేస్తున్న జిల్లా దళిత ఉద్యోగుల సంఘు నాయకుడు విజయ్‌కుమార్


గరుగుబిల్లి: నాగూరులో..


జియ్యమ్మవలసలో..


పార్వతీపురం: నివాళి అర్పిస్తున్న విజయచంద్ర


సాలూరు: మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి సంధ్యారాణి

అంబేడ్కర్ అందరివాడు

● వాడవాడలా జయంతి జయంతి కార్యక్రమాలు ● నివాళులు అర్పించిన నాయకులు

బలహీన, బడుగువర్గాలకు భారత రాజ్యాంగంలో సమన్యాయాన్ని పొందుపరిచిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరి వాడని వక్తలు అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అంబేడ్కర్ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

(ఆంధ్రజ్యోతి బృందం)


భామినిలో..


సాలూరు రూరల్: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం రాజన్నదొర


పాచిపెంట: పూలమాల వేస్తున్న రైతు సంఘం నాయకులు గౌరినాయుడు


సీతానగరం: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


కురుపాం: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు


గుమ్మలక్ష్మీపురంలో..


వీరఘట్టం: బూరుగలో..


మక్కువలో..



పాలకొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

కామన్ ల్యాండ్‌తో పర్యావరణ పరిరక్షణ


నెదర్లాండ్‌లో పంటలను పరిశీలిస్తున్న పారినాయుడు

గరుగుబిల్లి: కామన్ ల్యాండ్ అభివృద్ధి పథకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్య పడుతుందని జట్టు ట్రస్టు వ్యవస్థాపకుడు డా.డి.పారినాయుడు అన్నారు. జట్టు సంస్థ సేంద్రియ వ్యవసాయ విధానం అమలుకు కృషి చేస్తున్న నేపథ్యంలో నెదర్లాండ్‌లో సేంద్రియ విధానాలపై అవగాహన కల్పించేందుకు ఆ దేశ ప్రభుత్వం ఆయనను ఆహ్వానించింది. ఈ మేరకు ఆయన ఆదివారం సమాచారం అందించా రు. జట్టు ట్రస్టు ద్వారా పాఠశాలల విద్యార్థుల కోసం తయారు చేసిన పాటలు, పాఠ్యాంశాలను చూసి మంత్రముగ్ధులయ్యారన్నారు. 80 దేశాల నుంచి వచ్చిన ప్ర తినిధులు ఆరోగ్యవంతమైన భూమిని నిర్మించడంలో కృషి చేయాలని తీర్మానించారన్నారు.

శిఖరమెక్కి ఓటు హక్కుపై అవగాహన


దేవ్‌మాలిలో ఓటుపై అవగాహన కల్పిస్తున్న కొరాపుట్ కలెక్టర్ కీర్తివాసన్, జిల్లా యంత్రాంగం

సాలూరు రూరల్: ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు ఒడిశా రాష్ట్రం కొరాపుట్ జిల్లా కలెక్టర్ కీర్తివాసన్ ఆదివారం ఏవోబీలో ఎత్తయిన శిఖరమైన దేవ్ మాలిని అధిరోహించారు. ఒడిశాలో కొరాపుట్ లోక్‌సభ, పొట్టంగి అసెంబ్లీ, సాలూ రు మండలంలో సాలూరు అసెంబ్లీ, అరకు లోక్‌సభకు వచ్చే నెల 13న ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో కొరాపుట్ కలెక్టర్ దేవ్‌మాలిపై స్వీప్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కొరాపుట్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

గరుగుబిల్లి: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాల ని ఎస్‌ఐ వై.అమ్మన్నరావు సూచించారు. శనివారం రాత్రి ఉద్దవోలు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కల సమయంలో ఘర్షణలకు తావులేకుండా వ్యవహరించాలన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ అమ్మన్నరావు

జిల్లా కేంద్రంలో విజయచంద్ర ప్రచారం

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో కూటమి అభ్యర్థి విజయచంద్ర ఆదివారం ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, కమలం గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న విజయచంద్ర

ఎమ్మెల్యే జోగారావు దౌర్జన్యాలు దారుణం

పార్వతీపురం రూరల్: వైసీపీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు దౌర్జన్యాలు దారుణంగా ఉన్నాయని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని కూటమి అభ్యర్థి బోనెల విజయచంద్ర అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వలంటీర్లతో ఎమ్మెల్యే ఇంట్లో సమావేశం నిర్వహించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వలంటీర్లు ద్వారా ఓటర్లకు నగదు పంపిణీ కార్యక్రమానికి జోగారావు తెరతీశారని ఆయన ఆరోపించారు. సమావేశంపై అధికారులకు ఫోన్ చేసి నప్పటికీ ఎవరూ స్పందించలేదన్నారు. తమ నాయకులపై దాడి దారుణమని అన్నా రు. పట్టణంలో రోడ్డును బ్లాక్ చేసిమరీ సిద్ధం సభను నిర్వహించారని అన్నారు.

రాష్ట్రం బాగుపడాలంటే బాబు సీఎం కావాలి

● కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వరి

కొమరాడ: రాష్ట్రం బాగుపడాలంటే కూటమి అభ్యర్థులు గెలవాలని కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి అన్నారు. నయా, చినఖేర్జిల పంచాయతీల్లో ఆదివారం టీడీపీ మండల కన్వీనర్ ఎస్.ఉదయశేఖర్ పాత్రుడు అధ్యక్షతన జరిగిన సూపర్ సిక్స్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది పూర్తిగా కుంటుపడిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త మల్లేష్, టీడీపీ నాయకులు సుదర్శనరావు, పి.వెంకటి నాయుడు, లావణ్యలత, గంగారాం, డి.వెంకటనాయుడుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న జగదీశ్వరి

అభివృద్ధి చేస్తా.. అవకాశం ఇవ్వండి

● పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జయకృష్ణ

పాలకొండ: తనను గెలిపిస్తే పా లకొండ నియోజక వర్గ అభివృద్ధికి సహ కరిస్తానని కూటమి అభ్యర్థి నిమ్మక జయకృష్ణ కోరారు. మండలంలోని అంపి లి, అన్నవరం గ్రామా ల్లో ఆయన ఆదివా రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలను అందించారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు కర్నేన అప్పలనాయుడు, గర్భాన సత్తిబాబు, గంటా సంతోష్, గండి రామినాయుడు, తేజోవతి, తాడంగి సునీత తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న జయకృష్ణ

కళింగాంధ్రలో తిరుమలరావు కవిత

పాలకొండ: మండలంలో ని ఓని మండల పరిషత్ ప్రాథ మికోన్నత పాఠశాలలో సాం ఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదుమ తిరుమల రావు రచించిన కవిత, కళింగాం ధ్ర గ్రంథంలో స్థానం పొందిం ది. జిల్లా కేంద్ర గ్రంథాలయం లో సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన కళింగాంధ్ర గ్రంథం ఆవిష్కరణ సభలో తిరుమలరావును సన్మానించారు.

కూటమి విజయం తథ్యం: సంధ్యారాణి


మాట్లాడుతున్న సంధ్యారాణి

మక్కువ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం తథ్యమని సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మక్కువలో క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు ఏ విధంగా పనిచేయాలనే అంశంపై ఆదివారం కూటమి కార్యకర్తలతో ఆమె ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ భూస్థాపితం ఖాయమన్నారు. గులకరాయి కథతో జగన్మోహన్‌రెడ్డి సరికొత్త డ్రామాకు తెరతీశారన్నారు. అనంతరం కొయ్యానపేట పంచాయతీ నుంచి 40 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్పీ భంజ్‌దేవ్, గుల్ల వేణుగోపాల్, ప్రసాదరావు, గౌరీశంకర్, వెంకటరావు, రిషివర్ధన్, గంట అప్పలనాయుడు, మల్లేశ్వరరావు, తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా విజయానికి కృషి చేద్దాం

మక్కువ: వెంకమ్మపేట గ్రామంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు, అసమ్మతి నేత పెంట తిరుపతిరావును ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యా రాణి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. చిన్న చిన్న విభేదాలు సహజమని, నేటి నుంచి ప్రతి గ్రామాల్లో అందరం కలిసికట్టుగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తిరుపతిరావు మాట్లాడుతూ కలిసికట్టుగా కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం సంధ్యారాణికి శాలువా కప్పారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

పాలకొండ: అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం నిర్వహించారు. అగ్ని మాపక అధికారి జామి సర్వేశ్వరరావు అగ్నిమాపక అమరువీరులకు జోహా ర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది 46 అగ్ని ప్రమాదాలు, ఐదు రెస్క్యూ ప్రమాదాలకు హాజరై ఇద్దరు వ్యక్తులను, ఒక జంతువును కాపాడామని తెలిపారు. రూ.1.04కోట్ల ఆస్తిని కాపాడామని చెప్పారు. ఏదైనా ప్రమాదం జరిగితే 08941-260111 నెంబర్‌కు గానీ, 9553918425 గానీ సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలి


అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పార్వతీపురంటౌన్: అగ్నిప్రమాదాల నివారణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అగ్నిమాపక అధికారి పైడిరాజు అన్నారు. ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద నిర్వహించిన వారోత్సవాల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. అగ్నిప్ర మాదాల నివారణలో ఎంతోమంది జవానులు ఆశువులు బాసారన్నారు. వంట గ్యాస్ వినియోగం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ విషయంలో అవగాహన అవసరం అన్నారు.

విగ్రహాలకు అభిషేకాలు

భామిని: చిన్నదిమిలిలో రామాల యం ప్రతిష్ఠ సందర్భంగా విగ్రహాలకు ఆదివారం అభిషేకాలు చేశారు. వేద పండితులు వేద మంత్రాలతో మండలం లోని నిత్యార్చనలు, హోమాలు, క్షీరాధివా సం, ధాన్యాధివాసం, వేద స్వస్తి, పుష్ప, ఫల అభిషేకాలతో సీతారామల క్ష్మణ, ఆంజనేయ విగ్రహాలను అభిషేకాలు చేపట్టారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


అభిషేకాలు చేస్తున్న దృశ్యం

చంద్రబాబును సీఎం చేయడం లక్ష్యం

● బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీనాయన

బొబ్బిలి: బొబ్బిలి ఎన్‌డీఏ కూటమి ఎమ్మె ల్యే అభ్యర్థి బేబీనాయన ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు టీడీపీ ఇన్‌చార్జి దమయంతి అప్పలు, మాజీ కౌన్సిలర్ బూర్లి ధనలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో బేబీనాయన ఇంటింటికీ వెళ్లి పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు రాంబార్కి శరత్‌బాబు, రౌతు రామ్మూర్తి, పువ్వల శ్రీనివాసరావు, జనసేన, బీజేపీ నేతలు గిరడ అప్పలస్వామి, పాలూరు బాబు, లంక రమేష్, సంచాన గంగాధర్, బంటుపల్లి దివ్య, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● **తెర్లాం:** మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మం నాయుడుతో కలసి బేబీనాయన మండలంలోని ఎన్.బూర్జ వలస, ఆర్.గదబవలస, విజయరాంపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి, బాబు పాలూరి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, బీసీ సంక్షేమం కూటమితోనే సాధ్యం

● రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు

రాజాం: ఎస్సీ, బీసీ సంక్షేమం కూటమితోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ అన్నారు. ఆదివారం రేగిడి మండలం ఆమదాలవల స గ్రామానికి చెందిన 30 ఎస్సీ కుటుంబాలు, పురపాలక సంఘం పరిధిలోని పొనుగుటివలస గ్రామానికి చెందిన 10 బీసీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి ఆయన పార్టీ కండువా వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్ డ్రామాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు

రాజాం రూరల్: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కాలం చెల్లిన డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కూటమి రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ అన్నారు. రాజాంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డిపై రాళ్లదాడి ఘటనలో ఎన్నో అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సీఎంపై రాళ్ల దాడి చేస్తే భద్రతా వలయం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. నిజంగా జగన్ పై రాళ్లదాడి జరిగితే ముఖ్యమంత్రికి భద్రత ఇవ్వలేని డీజీపీ, ఇంటిలిజెన్స్ చీఫ్ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

ఒడిశా

రాయగడ: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతిని జిల్లా యంత్రాంగం ఆదివారం ఘనంగా నిర్వహించింది. స్థానిక కొత్త బస్టాండు కూడలి వద్ద, హరిజన వాడలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్, సబ్‌కలక్టర్ కళ్యాణి సంఘమిత్ర దేవి, జడ్పీ కార్యనిర్వాహక, అభివృద్ధి అధికారి నిహార్‌రంజన్ కహార్, అదనపు ఎస్పీ బిష్ణుప్రసాద్ పాత్ర తదితరులు హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అంబేడ్కర్ సేవలు సదా స్మరణీయమన్నారు. సామాజిక న్యాయ కోవిదుడు బహుగొప్ప దార్శనికుడు అని సబ్‌కలెక్టర్ సంఘమిత్ర దేవి అన్నారు. అనంతరం కృష్ణచంద్ర భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ జీవితం, దేశానికి ఆయన చేసిన సేవలు అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, తదితరులు

రాములోరికి నృత్యార్చన


నృత్యార్చన చేస్తున్న చిన్నారులు

సాలూరు రూరల్: సాలూరు పెదకోమటిపేటలో సీతారాముల ప్రయుక్త వార్షిక బ్రహోత్సవాలు సందర్భంగా ఆదివారం రాత్రి చిన్నారుల నృత్యార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. భరతనాట్యాచారిణి పూర్ణిమ శిష్యబృందంతో నృత్యార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 మంది చిన్నారులు శ్రీరామునికి సంబంధించిన గీతాలకు నృత్యార్చన చేశారు.

తపోవనంలో ఏకాహం

శ్రీరామ వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా సాలూరు తపోవనంలో పంచముఖ ఆంజనేయ ఆలయంలో ఆదివారం ఉదయం వరకు రామనామ సంకీర్తనతో ఏకాహం నిర్వహించారు. ఈ కార్యక్రమం రుత్వికుడు వినయశర్మ ఆధ్వర్యంలో ఏకధాటిగా విరామం లేకుండా 24 గంటల పాటు భక్తులు రామ సంకీర్తన జపించారు.

నేడు శ్రీనివాసానంద సరస్వతి రాక

సాలూరు రూరల్: సాలూరు మెంటాడ వీధిలో నిర్వహిస్తున్న సీతారా ముల వసంత నవ రాత్రి మహోత్సవాల్లో ఏపీ సాదుసంతుల పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి సోమవారం పాల్గొనున్నారు. ఈసంద ర్భంగా అయ న ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించనున్నట్లు మెంటాడ వీధి కోదండరామ ఆలయ అభివృద్ధి కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

గరుగుబిల్లి: తోటపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయాల్లో వసంత నవరాత్రి మహోత్సవాల్లో అర్చకుడు వీవీ అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 17న శ్రీరామ నవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వీవీ సూర్యనారాయణ తెలిపారు. కల్యాణంలో పాల్గొనే దంపతులు ముందుగా రూ.500 కార్యాలయంలో చెల్లించాలన్నారు.

ఘనంగా సుదర్శన హోమాలు

గరుగుబిల్లి: మండల కేంద్రం లోని శ్రీషిరిడీ సాయి బాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హోమాలు ఘనంగా నిర్వహించారు. భ క్తులు పాల్గొన్నారు.


హోమం చేస్తున్న భక్తులు